డాక్టర్ సుగుణ

ఎన్. రాజేశ్వరి

"డాక్టర్! డాక్టర్!" అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో ఎవరో దడదడా తలుపు తట్టారు.

డాక్టర్ సుగుణ, ఇంకా నిద్రపోలేదు. అప్పుడే పక్కవీధిలో ఒకరికి సీరియస్‌గా వుందంటే, వెళ్లి వచ్చి తడిసిన బట్టలు మార్చుకుంది. ఒకసారి చప్పుడుకి, బహుశ వర్షంవల్ల అలా వినపడిందేమొ అనుకుంది. కానీ, మళ్లీ అదే ధ్వని. వచ్చి తలుపు తీసింది.

అప్పటికే రిక్షా దిగి, గుమ్మంలో నుంచున్న అతను పూర్తిగా తడిసిపోయాడు. భుజంమీద నిండుగా కప్పిన పసిపాప. చటుక్కున లోపలి కొచ్చాడు. అతని క్రాఫంతా తడిసి నుదుటిమీదుగా నీళ్ళు కారుతున్నాయ్.

తలుపు తీసీతియ్యగానే, వెనుదిరిగి టవల్ తెచ్చింది: "ముందు మీరు తుడుచుకోండి." అంటూ అందించింది, అటు తిరిగి పాపని బెడ్‌మీద పడుకోబెడ్తున్న అతన్నుద్దేశించి.

ఇటు తిరిగి టవల్ అందుకుంటున్న అతను, ఆమె ముఖాన్ని చూసి ఉలిక్కిపడ్డాడు. "మీరు... మీరు...మీ...రా...!" అస్పష్టంగా గొణిగాడు.

ఆమె అప్పటికే గుర్తించింది. "అవును. నేనే..." చాలా నెమ్మదిగా అంది.

"బయట నేమ్ బోర్డు చూసి, ఇంకెవరో అనుకున్నాను."

"ఏం? నేనే అనుకుంటే రాకపోదురా?"

"అబ్బే! అలాటిదేంలేదు."

"ఆ ... ఇంతకీ?"

"అవును. పాపకి బాగా జ్వరంగా వుంది." అంటూ పక్కకి జరిగాడు. హై టెంపరేచర్! అంటూ హడావుడిగా తన పనిలో నిమగ్నమైంది.

అతను భయం భయంగా పాపనే చూస్తున్నాడు, ఆమె ఏం చెప్తుందోనని

"ఫర్వాలేదు. పాపకేం భయంలేదు. కానీ, యెందుకైనా మంచిది. ఓ నాల్గురోజులు పాపని యిక్కడే వుంచండి." అంది ప్రిస్క్రిప్షన్ రాసిస్తూ.

"చూడండి! యీ మందులు ప్రస్తుతం నాదగ్గర లేవు. రేపు నాలుగుకొట్లు గాలించైనాసరే తీసుకురండి. అవి వాడితీరాలి." అంటూ చింపిన కాగితం అందించింది.

"అదికాదు డాక్టర్..." సందేహంగా ఆగాడు.

"ఫర్వాలేదు. నాకు తెలుసు. పాప నిక్కడ వంటరిగా యెలా వుంచటం? అనేగా మీ సందేహం?"

"అవును. ఇంట్లో ఆవిడకి నిండునెలలు. ఆమె ఒక్కతే ఇంటికీ, ఇక్కడికీ మధ్య తిరగలేదు. నేను క్యాంపుకి వెళ్లిపోవాలి."

"ఫర్వాలేదు. ఆవిడకంత శ్రమ యివ్వకండి. మీ పాపకేం లోటురాదు. అన్నీ నేను చూసు కుంటాను. ఆఁ! ఇంతకీ ఆవిడ డెలివరీకి పుట్టింటికి వెడుతున్నారా? లేకపోతే యిక్కడికే తీసుకురండి. మీ బంధువు లెవరొచ్చినా రాకపోయినా, మీరు క్యాంపులో వున్నా, మీ పాపకీ, శ్రీమతికీ ఏ లోటు రాదు ... మీరు పూర్తిగా తడిసిపోయారు." అంటూ అతనివైపు చూసింది.

ఈదురుగాలికి చలికూడా బాగానేవుంది. ఒంటికి అతుక్కుపోయిన తడిసిన టెర్లిన్ షర్టులోంచి అతని బనీను, మిగిలిన తెల్లని శరీరం భాగం, లైటుకాంతి పడి తమాషాగా కనుపిస్తోంది. తడి తడిగా చెదిరిన క్రాఫు, తెల్లని విశాల

పైభాగంమీద, నల్లగా, అక్కడక్కడ పడి, వింత అందంగా వుంది. తడిసినప్పుడు ఆడవాళ్ళేకాదు, మగవాళ్ళుకూడా అందంగానే వుంటారు అనుకుంది. అతను తల పైకెత్తటంతో, చటుక్కున చూపు మరల్చి, "ఉండండి. ఒక్కక్షణం..." అంటూ లోపలికెళ్ళి, పొగలుగ్రక్కుతున్న కాఫీ తెచ్చింది... "తీసుకోండి" అంటూ.

"ఈ అర్ధరాత్రి ఎందుకండీ శ్రమ ?"

"ఉహుం! మీరారోజు అర్ధరాత్రికాదు ? శ్రమపడింది ? ..."

"భలేవారే. మీకింకా గుర్తుందా ?"

"అవును మీ మగవాళ్ళు మర్చిపోవటం సహజం. కానీ... స్త్రీలు తనకి మంచి చేసినా, చెడు చేసినా, ఆ వ్యక్తిని జీవితాంతం మర్చిపోరు."

"అబ్బా !... థ్యాంక్యూ... మళ్లీ రేపుదయం కలుస్తాను అంతవరకూ !" అంటూ లేచాడు పొగడ్తకి సిగ్గుపడుతున్నట్టు.

"మీ పాపకేం ఫర్వాలేదు. నిశ్చింతగా వుండండి." అంటూ ధైర్యం చెప్పి తలుపేసుకుంది వెళ్లిపోతున్న అతన్ని చూస్తూ... "ఎంత చిత్రం?" తను ఈనాడిలా డాక్టరౌతుందని కలలోకూడా అనుకోలేదు. ఆనాడు... అవును... ఆనాడు... గతం కళ్ళముందు కలలా కదిలింది

* * *

భార్యని నడిబజారులో అమ్మినవాడు, అడవులకి పంపినవాడు, జూదంలో ఓడిపోయి, విందు సభలో భార్యకి వలువలు వలుస్తుంటే, నిలువు గుడ్లేసుకుని, మౌనంగా తిలకించినవారు. వీరు మన భారతదేశంలో మనం గొప్పగా చాటిచెప్పుకునే పురుష పుంగవులు. ఆదర్శమూర్తులు. మనకి వీళ్ళంతా ఆరాధ్యదైవాలు. ఈ జాతికి చెందిన మహానుభావుడే తన భర్త. ఇలాంటి పవిత్రులకి భార్య తప్పొప్పులు న్యాయాన్యాయాలు, మంచి చెడ్డలు, విచారించే విచక్షణా జ్ఞానం వుండదు. అందుకే వీరంతా చిరస్మరణీయమైన చరితార్థులు. అటువంటి పుణ్యపురుషుడైన తన భర్త గుర్రపు పందాల్లో గెలవలేక, మగువల మధ్య తిరుగుతూ, మద్యంలోనె పూర్తిగా మునిగిపోయి, వ్యామోహంలో అన్నీ కోల్పోవటంతో అతని కంటికి భార్య భార్యగా కాక, మరోలా కన్పించటం మొదలుపెట్టేసరికి, పాపం! ఏం చేస్తాడు.. అర్ధరాత్రి నడిబజార్లోకి అక్రమంగా గెంటివేసాడు. అయితే ఆనాటి భార్యల్ని పతివ్రతలన్నారు. మరి... తనని అలా అనలేదు. అంతే తేడా. ఎందుకంటే మనం అలాంటి దేవతలం కాదుగనుక.

అయితే ఆరోజు బయట శీతాకాలపు ఎముకలు కొరికే చలి. అందరు లైట్లార్పుకుని, వెలుతురులో వున్నతనని, చీకటి కిటికీల్లోంచి వినోదం చూస్తున్నారు. ఆ నిశ్శబ్ద నిశీథిలో రోడ్డుమీద వంటరిగా తను. సాటి ఆడదానికి పరాభవం జరుగుతుంటే, బాధపడేవారికంటే, సంతోషించేవారె ఎక్కువగా వున్న రోజులు. అయితే తనని, ఆ రోజుల్లోలాగ, మనం సినిమాల్లో చూసినట్లు, కథల్లో వర్ణించినట్లు, ఎవరు అమాంతంగా ఎత్తుకుపోయి రక్షించెయ్యలేదు. కానీ అలాటిదే మరొకటి మాత్రం జరిగింది.

అందరికంటె, విరుద్ధంగా, అతను అదే ఎదురింట్లో అతను లైట్లన్నీ వేసుకుని గుమ్మంలోనే నిలబడి తిలకిస్తున్నాడు. తననుకుంది. ప్చ్ ! ఈయన మాత్రం ఎందుకు ? తనని యిలా చూడటం ? తలుపేసుకుని అందరిలా చీకట్లోంచి నాకు కనుపించకుండా నన్ను చూడచ్చుగా. ఎంత అమానుషం ? నాకు తెలిసేలా నన్ను చూడటం; ఎంత ధైర్యం ? మిగిలిన వాళ్ళకంటె క్రౌర్యం కాదూ ? సాటి మగవాడి దౌర్జన్యాన్ని అరికట్టటానికి సాహసించలేని యితను... ఓ అబలని వినోదం చూస్తున్నాడు. ఆ జాతి అంతా ఒకటే... అనుకుంది కసిగా. కాళ్ళు లాగి లాగి గేటు ప్రక్కన కూర్చుంది. చలి. దోమల గోల, కటిక నేలమీద గుచ్చుకుంటున్న రాళ్ళు. ఫోం బెడ్‌మీద పడుకునే తను... భర్త నీడ దాటితే పట్టిన గతి... ప్చ్

daCunha/CS/20 TL

ఏ ఆడదానికీ యిలాటి పరిస్థితి వద్దు. అప్పటికే నిద్రమాత్రలు ఓ గుప్పెడు మింగేసింది. కళ్ళు కొద్దిగా మూతలు పడుతున్నాయ్. మత్తు ఆవహిస్తోంది. ఇక యీ జీవితానికి యీ ఒక్క రాత్రి. తెల్లగ్గా అనుకుంది. రేపటి రాత్రిని తను ఎదుర్కోవలసిన అవసరం లేదు. అనుకుంటే మనసుకెంతో హాయిగా వుంది. కాకిమూకలాంటి ఈ సంఘంలో తను రేపు ఏమవనక్కర్లేదు. ఇంటా బయట నరకంలోంచి తను శాశ్వతంగా తప్పుకో వచ్చు. నిజంగా దేముడంటూ వుంటే తనింక బ్రతక్కూడదు. తనకి ఆ భగవంతుడు ఈ ఒక్క మేలు చెయ్యాలి. గట్టిగా అనుకుంది మనస్సులో. ఊహూ... అంత బాధలోను నవ్వు వచ్చింది. పోయే ప్రాణాన్ని నిలబెట్టమని భగవంతుడికి మొక్కుతారు. ముడుపులు చెల్లిస్తారు. కానీ, తను ? ఆలోచిస్తుండగానే అతను... అవును... అతనే దగ్గరకంటూ వచ్చాడు. తను గమనించనేలేదు.

"మీ కభ్యంతరం లేకపోతే ... యీ రాత్రికి మా యింట్లో పడుకోండి." మాటలో యెంత మంచితనం.

"ఉ...హూ...వద్దులెండి. రేపు మిమ్మల్ని కూడా అసభ్యంగా మాట్లాడతారు" అంది ఆశ్చర్యంతో, తన ఊహకి విరుద్ధంగా జరుగుతున్నందుకు.

"రేపటి సంగతి అప్పుడాలోచిద్దాం!"

"వద్దండీ! నేనెవరికీ మంచి చెయ్యలేను. చెడుమాత్రం ఎందుకు ?"

అతను కదల్లేదు. మొండికేసాడు. పైగా అతని భార్య పుట్టింటికి వెళ్ళింది. ఎదురుగానే వున్నా, కనీసం ఆమెతోకూడా తన కెన్నడూ పరిచయంలేదు. అందరు తలుపులేసుకుంటే, ఇతనికిమాత్రం యెందుకీ బాధ? పైగా తను మాత్రలు మింగింది. ఏదైనా జరిగితే అతనిమీదకే రావచ్చు. వద్దు...వీల్లేదు. తను అసలే వెళ్ళకూడదు. స్థిరంగా అనుకుంది. ఈ రోడ్డుమీద యిక్కడే యిలా దిక్కులేనిచావు చచ్చిపోవాలి. ఇది ఏ జన్మ పాపమో. అంతే! తనుమాత్రం వెళ్ళకూడదు. అతని పచ్చని జీవితానికి తనవల్ల కళంకం రాకూడదు. "వద్దు మిష్టర్ ! మీ మంచితనానికి మచ్చ తెచ్చుకోవద్దు!" కానీ అతను వినలేదు. మొండిపట్టు పట్టాడు.

సాధారణంగా అందమైన మనిషికి, మంచి మనస్సుండదంటారు. మరి రెండూ అందంగావున్న వారిని ఏమంటారో తన ఊహ కందలేదు. తనకి వాళ్ళింట్లో పడుకోక తప్పలేదు. అప్పటికే తనకి మగతతో కళ్ళు బరువెక్కుతున్నాయ్. ఇక్కడ పడిపోతే ఇతను గ్రహించేసి, ఆస్పత్రిలో పడేసి బ్రతికించెయ్యగలడు. తను బతకాలనుకోవటంలేదు. అంచేత కామ్‌గా పడుకోవటమే మంచిది, అనుకుంది అతన్ని అనుసరిస్తూ. ఎన్ని జతల కళ్ళు పరికిస్తున్నాయో అనుకుంటే నవ్వు వచ్చింది. అంతే! ఇక తనకేం తెలియదు. ఆ తర్వాత అమ్మ చెప్పింది

ఆ మర్నాడు ఉదయం ఎంతకీ లేవకపోవటంతో, అతనికి భయంవేసి, ఇరుగుపొరుగుల్ని పిలిచాడట. వాళ్ళ సహాయంతో ఊళ్ళో వున్న బాబాయికి ఫోన్ చేసి, అమ్మకి కూడా వైరిచ్చారని చివరి క్షణంలో ఆస్పత్రిలో పడేసి తనకి, అందరు కలిసి ప్రాణం పోసేసారని. అతనే రక్షించకపోతే ఆ రాత్రి, తను అలా రోడ్డుపక్కని చచ్చిపడివుండేదని... అంతే ఆనాటినుంచి తనింక అమ్మదగ్గిరే వుండిపోయింది. ఇక భర్త మాట తలపెట్టలేదు. అప్పటికే తను పి. యు. సి. పాస్ అవటంతో, వెంటనే యీ డాక్టరు కోర్సు చదివి, యిక్కడ యీ పల్లె బస్తీ కాని ఊళ్ళో, ప్రాక్టీసు పెట్టుకుని, జీవితాన్ని గడిపివేస్తోంది. భర్త మళ్లీ పెళ్లి చేసుకున్నాడని ఎవరో చెప్పగా వింది. అయినా యిక తనకి అనవసరం. తనకీ జీవితం ఎంతో తృప్తిగా వుంది. డాక్టరుగా ఎంతోమందికి సేవ చేయగలుగుతోంది. మానవ సేవే, మాధవ సేవ అన్నారు. చాలు. ఈ జన్మకీ పుణ్యం. అనుకుంటూ, పాపని సమీపించింది. కాకతాళీయంగా యితను కలవటం, తను డాక్టరు కావటం అంతా చిత్రం!

శిల్పాలకు ఊపిరులు

అవి శిలలు —
రేపు ప్రభవించే శిల్పాలకు ఊపిరులు
వన్నెల రసరేఖల ప్రసవించే విరులు

అవి మ్రోళ్ళు —
రేపు చిగిర్చి విచ్చుకునే ఆకుల సెలయేళ్ళు
నిరాశలోనుండి ఉదయించే నిప్పులాంటి
విశ్వాసానికి ప్రతీకలు

అవి మొండిగోడలు —
రేపు వెలిసే అపూర్వ భవనానికి పునాదులు
విరిగిన కెరటాల్లోనుండి విజృంభించే
ప్రవాహాలకు ప్రతినిధులు

అవి మట్టి పిడికిళ్ళు —
యీ దేశాన్ని పాలించే నిప్పుల కళ్ళు
చెమటలోనుండి వికసించిన రంగుల హరివిల్లు.

— రామా చంద్రమౌళి

తృప్తిగా నిట్టూర్చి, సమీపంలోనే వున్న తన బెడ్ మీద నడుం వాల్చింది.

* * *

"అబ్బబ్బా! గీతా! నేను చెప్పేది, నీ కర్థం కాదు"

"నాకేం అర్థం కావక్కర్లేదు. అదేగా దాని దగ్గిరకే మీ పాపని తీసుకెళ్ళారట. అది చెప్పినట్టు నేను అక్కడికే వెళ్లాలట. ఇంకెక్కడ దిక్కు లేనట్టు. ఛీ...ఛీ... మీకు సిగ్గు లేకపోతే వందసార్లు వెళ్ళండి. అక్కడే కులకండి. నేను పుట్టింటికి పోతే మీ కసలీ అడ్డంకూడా వుండదు. ఆ రోజు చుట్టుపక్కల యిరుగు పొరుగు వాళ్ళంతా ఎంత అసహ్యంగా చెప్పుకున్నారు? ఏం? అందరి మొగాళ్ళకి లేని ఆదర్శం మీకే వచ్చిందా? పైగా నేను లేనప్పుడు, పరాయి ఆడదాన్ని యింట్లో ఎలా వుంచుకున్నారు? ఏం? మిగిలిన వాళ్ళెందుకు చెయ్యలేదూ? మీ ఒక్కరికే వచ్చిందా అం గొప్ప? నేను వచ్చిన మర్నాడు ఎంత గుసగుసలు ఎంత నీచంగా చెప్పుకున్నారు? చివరికి యిల్లు కూడా ఖాళీ చెయ్య వలసివచ్చిందే? పాతబం పోయిందనుకున్నాను. మళ్లీ ఇక్కడ దాపురించిందన్న మాట? అదేదో మీరే వెళ్లి కులకండి..."

"గీ ... తా ... యు ... షటప్!" చెం వెళ్ళుమంది ఛీ...ఛీ...తల పట్టుకుని భారంగ కూలబడ్డాడు.

"అవునండీ! కొడ్తారు. కొట్టకేం చేస్తారు? యెంత నీచానికైనా దిగుతారు. అసలీ మగవాళ్లే యింత..." కసిగా తిడుతూనేవుంది గీత. ఎందరెన్ని కూసినా, కనీసం భార్య అయినా అర్థం చేసుకుంటుం దనుకున్నాడు తను. ఇందులో తను చేసిన నేరం ఏమిటి? పాపం! ఆమె తప్పుమాత్రం ఏముంది? ఆ పరిస్థితిలో తన అక్కో, చెల్లెలో వుంటే ఏం చేస్తాడు? తనూ అదే చేసాడు. ఈ కుళ్లసమాజంలో కుళ్ళు మనుషులకే ఎక్కువ స్థానం. మంచిని అర్థంచేసుకునేవారే లేరు. ఆమె బ్రతికి బయటపడి యీనాడు ఎందరికో ప్రాణదానం చేస్తోంది. అటువంటి దేవతకి ఇంతటి కళంకం వద్దు...వద్దు. ఊహించడానికే అసహ్యంగా వుంది వద్దు ... వద్దు సుగుణా! నీ మంచితనమే నీకు రక్ష! అనుకుంటూ బరువుగా కళ్లు మూసుకున్నాడు కృష్ణప్రసాద్.

మర్నాడు ఆమె రాసినప్రకారం మందులు తీసుకెళ్లాడు. అదేరోజు సాయంత్రం తను క్యాంపుకి వెళ్లిపోతున్నట్టు, తన భార్య గనుక వస్తే చూసుకోమని, ఇద్దరి బాధ్యత అప్పగించి వెళ్లిపోయాడు.

భార్యాభర్తలిద్దరి మధ్య మౌనం. ఆమె వెళ్ళనని చెప్పినా వినిపించుకోకుండా నిర్లక్ష్యంగా వెళ్లిపోతున్న భర్తమీద విరుచుకుపడింది గీత.

మర్నాడు పాపకోసం తప్పనిసరిగా వచ్చింది గీత. మనసులో కసి, ద్వేషం. పైకిమాత్రం సభ్యతకోసం మాట్లాడింది.

ప్రస్తుత పరిస్థితికి అక్కడ అంతకంటె మరో ప్రయివేటు డాక్టరు లేదు. గవర్నమెంట్ హాస్పటల్ వున్నా, మనలాంటివాళ్లు అడుగుపెట్ట లేరు. పైగా లేడీడాక్టరు లేదు. ఇక యీవిడ తప్పదేమో, అనుకుంటె మనసు భగ్గుమంది గీతకి. వీల్లేదు. ఆయన వచ్చాక దెబ్బలాడి పుట్టింటికే వెళ్లిపోవాలి. మనసులోనె నిర్ణయించుకుంది సభ్యతకోసం పొడిపొడిగా మాట్లాడి, పాపని చూసుకుని వెళ్లిపోయింది.

మనం అనుకున్నట్లుగా అన్నీ జరగవ్. మన కిష్టం లేకపోయినా, ఒక్కొక్కప్పుడు పరిస్థితులకు తల ఒగ్గక తప్పదు. గీత పరిస్థితి అంతే అయింది. ఆ రోజు ఉదయం నుంచి వంట్లో నలతగానే వుంది. క్రితం రోజు రాత్రికే వస్తానని చెప్పి వెళ్లి భర్త యింకా రాలేదు. పుట్టింటికి వెళ్లాలనుకున్న గీతకి, అప్పుడే నొప్పులు మొదలయ్యాయ్. పక్కింటి పిన్నిగార్ని సలహా అడిగింది ఆవిడ "ఫర్వాలేదమ్మా! సుగుణ చేతి చలవ మంచిదే. పైగా పిల్లకూడా అక్కడే వుంది గనుక, యింక సందేహం ఎందుకు

'జీవితంలో వసంతం'లో ప్రభ

* సినిమా విశేషాలు *

హిట్ పాటలున్న అక్కినేని చిత్రం

సుగుణా పిక్చర్స్ నిర్మించిన కాస్ట్లీ వర్ణచిత్రం "రాజా రమేష్" అందరినీ ఆకర్షించే అన్ని హంగులను గొనియున్నది. జులై ఏడున విడుదలయ్యే యీ చిత్రంలో అక్కినేని... వాణిశ్రీ... జగ్గయ్య గార్ల పోటీ నటన ప్రేక్షకుల ప్రశంస అందుకుంటుంది.

ఇందులో పాటలు :

ఒకటి : "ఎంతో రసికుడు దేవుడు"
రెండు : "నింగి మీద జాబిలి"
మూడు : "చంద్రుడు కనపడలేదని"
నాలుగు : "వాయించు ఆదితాళం".

పై నుదహరించిన పాటలను బాలు... సుశీల ఎంతెంతో తియ్యగా పాడారు. "మామ"కు మరింత పేరు వస్తుంది.

"రాజా రమేష్" వర్ణచిత్రాన్ని బహుజన రంజకంగా రూపొందించే ప్రయత్నంలో విక్టరీ మధుసూదనరావు మళ్లీ జయించారు చిత్రం ఆద్యంతం ఆసక్తిదాయకంగా వుండేట్లు దర్శకునికి, ఎడిటర్ సంజీవి తోడ్పడ్డారు

"రాజా రమేష్" చిత్రానికి ఆచార్య ఆత్రేయ, ఛాయాగ్రహణ దర్శకుడు సెల్వరాజ్, సంగీతసారధి మహదేవన్ మూలస్తంభాలు.

ఒక స్వీట్ పిక్చర్‌ను నిర్మించిన ఎమ్. శేషగిరి రావును ప్రేక్షకులు నిండు మనసుతో అభినందిస్తారు.

వరుసగా విజయపరంపరలను అందుకుంటూ వస్తున్న విక్టరీ... అక్కినేని... వాణిశ్రీగార్లకు "రాజా రమేష్" ఘన విజయాన్ని చేకూర్చగలదన్న నమ్మకం యీ విలేఖరికి ఏర్పడింది.

క్రాంతికుమార్ చిత్రంలో అక్కినేని

అభిరుచివున్న మంచి నిర్మాత శ్రీ క్రాంతికుమార్ అని చెప్పడానికి ఆధారాలు మాణిక్యాల్లాంటి మూడు చిత్రాలున్నాయి. "శారద... ఊర్వశి... జ్యోతి".

శ్రీ క్రాంతికుమార్‌కు, అగ్రనటునితో సినిమా తీయాలన్న తలంపు "శారద" చిత్ర నిర్మాణం నాటినుంచి వుంది.

ఆయన కోరిక జూన్ 11న యీడేరింది. "కళాప్రపూర్ణ" శ్రీ నాగేశ్వరరావు, శ్రీ అన్నపూర్ణా సినీ ఎంటర్ ప్రైజస్ అధినేతకు పని చేస్తానని మాట యిచ్చారు.

"స్టార్ డైరెక్టర్" శ్రీ రాఘవేంద్రరావు... అక్కినేని చిత్రానికి దర్శకత్వం నిర్వహించడం, క్రాంతికుమార్ చిత్రంతో ప్రారంభమవుతుంది.

సుగుణ దగ్గరికి ? పద..." అంటూ, రిక్షాలో కూడా వెళ్ల దింపింది.

అబ్బాయ్ రాగానే పంపుతాను తల్లీ. మరేం దిగులు పడకు. మీవాళ్ళకికూడా ఓ టెలిగ్రాం కొడితే రేపటికల్లా వస్తారు. అందాకా మేమంతా వున్నాం" అంటూ ధైర్యం చెప్పి వెళ్లిపోయింది పిన్నిగారు.

గీతకి కానుపు చాలా కష్టమైంది. సుగుణకి ధైర్యం చాలక, గవర్నమెంట్ హాస్పటల్‌లో వున్న మరొక డాక్టరు నరేంద్రని పిలిపించింది. చివరికి అతను కలుగచేసుకుంటేకాని, డెలివరీ కాలేదు. మొత్తంమీద తల్లి పిల్ల కులాసాగా వున్నారు. తేలిగ్గా నిట్టూర్చింది సుగుణ.

చూడు గీతా! ఎంత నీరసపడిపోయావో! అంటూ బెడ్‌మీద కూర్చుని, ఆమె నుదుటిమీద ముంగురుల్ని సవరించాడు.

"మీ పంతమె నెగ్గిందా? బ్రతికిపోయి మీ కడ్డుగా వుండిపోయానని బాధగా వుందా?"

"గీతా... ఏమిటి నువ్వంటున్నది?" అసహనంగా అన్నాడు.

"అవునండీ! మీరు వూళ్ళో లేకపోవటంవల్ల నేనిక్కడికి రాలేదు. మీరున్నా నన్నిక్కడికే తీసుకొచ్చే వారు. పాపం! నా బాధ మీకు మళ్లీ తప్పలేదు. అంత డాక్టరయివుండీ యింత తెలివితక్కువగా నన్నెందుకు బ్రతికించినట్లు? మంచి మిగలాలనా?"

"ఛీ...ఛీ...గీతా! నీకు ... నీకు ... నీకర్థం కాదు.

"కృష్ణగారూ! మీరో నిముషం తప్పుకుంటారా?" అతన్ని మధ్యలో అడ్డుకుంటూ ప్రవేశించింది సుగుణ.

డాక్టర్ సుగుణ

ఇద్దరూ ఉలిక్కిపడ్డారు, ఆవిడ వింటేమో అనుకుంటూ.

"డాక్టర్! మీరు ... మీరు...' అర్థోక్తిలో ఆపేసి వెళ్లిపోయాడు.

గీత కూడా కొంచెం చిన్నబుచ్చుకుంది.

"గీతా! నీకు చాలా రెస్ట్ కావాలమ్మా! యెక్కువగా ఆలోచించవద్దు. నిన్న వచ్చిన డాక్టరు మళ్ళీ యిప్పుడు వస్తారు. నీకేమైనా బాధలుంటే వారికికూడా చెప్పు. సరిఅయిన మందు వాడవచ్చు."

ఆ మంచితనంతో గీత నోటంట మాట రాలేదు. "డాక్టర్! ఒక్క మాట అడగనా?"

"అడుగమ్మా!"

"నిన్న డెలివరీ చేసింది అతనేటగా?"

"అవునూ."

"అయితే ఆ సంగతి మావారికి తెల్సా?"

"గట్టిగా నవ్వింది. భలేదానివే! అసలతనేగా, ఆ డాక్టర్ని దగ్గిరుండి తీసుకొచ్చారు."

"నిజంగా?" వెరగుపడింది గీత.

"అవును. నిజం."

"ఏమిటీ? తన డెలివరీకి మగ డాక్టర్ని అతనే దగ్గిరుండి తీసుకొచ్చారా? యెంత మంచితనం!" ఆశ్చర్యపోయింది గీత.

"అవునమ్మా! నేనే తీసుకురమ్మన్నాను. చూడు గీతా! ఒక చిన్న విషయం చెప్పాలనుకుంటున్నాను. మీ సంభాషణ విన్నందుకు మన్నించు. కానీ, అతనిమీద నీకున్నది దురభిప్రాయం. నువ్వు పొరబడుతున్నావమ్మా! చూడు! డాక్టరు ఆడ అయినా, మగ అయినా పేషెంట్లు ఆడ మగా అంతా వస్తారు. అందరినీ సమానంగా ఆదరించి పంపటం డాక్టరు ధర్మం. అంతమాత్రాన, అక్రమ సంబంధాలుండవు కదా! అలాగే ఆపదలో వున్నవారు ఎవరైనా ఆదరించటం మంచివాళ్ళ ధర్మం. అంతే జరిగింది. అంతకంటె మరోలా భావిస్తే, నేను దురదృష్టవంతురాలిని..." బాధగా అంది సుగుణ.

"క్షమించండి డాక్టర్...!"

"ఫర్వాలేదు. ఇది ఆడవారి సహజగుణం. నీ తప్పేంలేదు." అంటూ వచ్చిన పని పూర్తి చేసుకుని స్టెతస్కోప్‌తో వెళ్లిపోయింది. పది రోజుల తర్వాత అతను ఆమెని యింటికి తీసుకుపోతూ...

"డాక్టర్... మీ బిల్లు...!"

"భలేవారే... నా...కు... మీరు... బిల్లు చెల్లిస్తారా? ఎంత న్యాయం అండీ?"

'అంటె మీ ఉద్దేశ్యం?"

"నేనిలా డాక్టరు కావడానిక్కారణం ...ఆనాడు మీరు కాదూ! వద్దు మిస్టర్. మీ దగ్గర బిల్లు తీసుకోవటం నావల్ల కాదు"

అతను బలవంతపెట్టినా ఆమె పుచ్చుకోలేదు అతను భార్య పిల్లల్ని తీసుకుని రిక్షా ఎక్కాడు.

"నేను మిమ్మల్ని అపార్థం చేసుకున్నానండీ! వెరీ... సారీ!" అంది గీత... రిక్షాలో దగ్గరగా జరిగి కూర్చుంటూ.

"పోన్లె... యిప్పుడర్థం చేసుకున్నావ్‌గా." అంటూ మరింత దగ్గరగా జరిగి, ఆమె నడుం చుట్టు చెయ్యి వేసి, యింకా దగ్గరగా అదుముకున్నాడు. ఆమె బాలెంత అనీ, అది రిక్షా అనీ మర్చిపోయిన కృష్ణప్రసాద్. దూరంనుంచి గమనిస్తున్న డాక్టర్ సుగుణ...

"లాంగ్... లివ్... మై... డియర్..." అస్పష్టంగా గొణుక్కుంది.